వైశాఖ మాసం ఎండలు మండిపో తున్నాయి. కుంటలు, చెరువులు, బావుల్లో నీళ్ళు ఎండ తీవ్రతకు ఆవిరై పోతున్నాయి. వల్లభరాయుడికి వంట్లో తాపం పెరిగి పోతున్నది. చమటతో ఒళ్ళంతా తడిసిమోపెడవుతున్నది. పడే సిన కొత్త పార్టీమీద విపరీతమైన ద్వేషం. అంతకుమించి ఎదురు పార్టీ కాశి నాయుడు కీర్తి ప్రతిష్ఠలు ఆకాశం అందుకుంటున్నాయి. అందరూ బ్రహ్మ రథం పడుతున్నారు.

ఆ రోజు సాయంత్రం చెరువు కట్టమీద అనుంగు జనంతో వల్లభరాయుడు. నోట్లో వున్న ట్రిపుల్ ఫైవ్ సిగరెట్టు చివరి నిప్పులా మనస్సు రవరవలాడుతోంది. హంగుదార్లు ఏ వీధిలో, ఏ వార్డులో ఎన్ని ఎన్ని ఓట్లు పడ్డాయో బేరీజు వేసుకుంటున్నారు.

❋ ❋ ❋

వల్లభరాయుడు మస్తిష్కంలో ఓ ఆలోచన తళుక్కున మెరిసి మాయమయింది మెరుపులా. ఆ మెరుప వెలుగులో పోలేరమ్మ గుడి గోపురం తళుక్కుమంది.

"ఓరేయ్ పోతురాజు" అన్నాడు రాయుడు.



"కాపా" వదిగి చేతులు కట్టుకున్న పోతురాజుకు రాయుడి చూపులో ఆంతర్యం అర్థం అయింది. తలూపాడు పోతురాజు.

"రాజూ, ఆ పోలేరమ్మ గుడి చూడు వరి చేలో ఒంటరి తాడిచెట్టులా వుంది కదూ!" వల్లభరాయుడి సిగిరెట్టు చివరి "దమ్ము" లాగి గిరవాటేసి పంచె సరిచేసుకుంటూ సెల్‌ఫోన్ చెవి దగ్గర పెట్టుకున్నాడు. రింగయిన సెల్ ఆగిపోయింది.

❀ ❀ ❀

పూర్వం ఆ వూరి పొలిమేరల్లో పోలేరమ్మ గుడి చాలా ప్రాచుర్యం వుండేది. కాటయ వేముడి కాలంలో గుడికి యీనాములిచ్చి వల్లభ రాయుడి ముత్తాత వెంకటాద్రినాయుడు పాలెకాడు వున్న కాలంలో గుడి భారీగా 40 ఎకరాల పొలం రాసి యిచ్చి వైభవంగా జాతర, ప్రభలు వేసి బండ్లు కట్టేవారట. వందలేసి బండ్లు అమ్మవారి జాతరకు వచ్చేవి.

గణాచారులు ముందర చిందేస్తుంటే, డప్పులు, జోళ్ళు, రుంజలు యడతెరిపి లేకుండా మోగేవి. దున్నలు, కోళ్ళు, కొక్కిరాయిల మెడలు ఒక్క వ్రేటుతో తెగి అమ్మవారికి నైవేద్యం అయిపోయేవి. రక్తం ఏకధాటిగా, అమ్మవారి కుంకుమరాశితో కలిసిపోయేది. జాతరయిన మర్నాడు వర్షం విపరీతంగా కురిసేది. పంటలు పండి, గాదెలు నిండేవి."

❀ ❀ ❀

"కాపా! అసలు ఆ ఇగ్రహం చూశారూ! చెడునంతటినీ వక్కసారి ప్రక్షాళనం చేసేందుకు అవతరించిన దేవతలాగుంది కదూ!"

"అసలు అమ్మవారికి మొక్కి ఇంటికెళ్ళే సరికే పన్లు అయిపోయేవిట. ఓపాలి మీ తాత ఎంకటాద్రి చౌద్దరి గారు పొలం దున్నతా వుంటే, ఎలపట, దాపటెద్దులు రెండూ కాడి మీద నిలబడి ఎంత అదిలించినా కదలలేదంట. నాగేలు ఒక్క అంగుళం అన్నా ముందుకు కదలలేదంట. ఎంబడే చౌదరిగారు నాగేలు చాలు కాడ తవ్వితే అపుడు బయటపడ్డదంట యీ యిగ్రహం. ఆ తరువాత ఆ రెండు ఎడ్లు చనిపోతే అమ్మవారికి జాతర చేయించి గుడి కట్టించారంట మీ ముత్తాత. గుడికి ఎదురుగానే పొలంలో రెండెద్దులకు సమాధులు కట్టించారు. అదిగో అయ్యే ఆ సమాధులు" పోతురాజు చెప్పడం ఆపాడు.

అయివేజు తింటమేగాని, గుడి గురించి పట్టని రాయుడు అమ్మవారు గురించి అడిగే సరికి హంగుదార్లకి ఆశ్చర్యమేసింది.



ఇటీవల హైద్రాబాద్‌లోని సిటీ సెంట్రల్ లైబ్రరీలో జరిగిన "ఫోర్ అండ్ ఫైవ్" కథల సంకలనం. ఆవిష్కరణ సభలో (ఎడమ నుండి) శ్రీయుతులు కొల్లూరి సోమశంకర్, ఓం ప్రకాశ్ నారాయణ, శ్రీపతి శర్మ, చంద్రశేఖర్ ఆజాద్, వద్ది విజయ సారథి, శ్రీరమణ, కె.బి. లక్ష్మి, చంద్ర, సుధామ, కస్తూరి మురళీకృష్ణలు పాల్గొన్నారు.

"కాపా! మనం జాతర చేయిద్దాం" అన్నాడు పోతురాజు.

"గుడిని బాగు చేయించి" అన్నాడు పడమటి వీధి ఎంకటేసు.

"ఎంకటేశా! మన ముఠా వాళ్ళనందరినీ పొంగళ్ళకి సిద్దంగా వుండమను" అన్నాడు వల్లభరాయుడు.

❀ ❀ ❀

## అమ్మా!



అమ్మా! నన్ను క్షమించు
నేను అమ్మనయ్యేవరకూ
నిన్ను గుర్తించలేకపోయాను
నీ కడుపులో వుండగా
నిన్ను తన్నే వుంటాను
నీ పేగుల్ని పిండేశాను
నీ రక్తమాంసాలు తినేశాను
ఇప్పుడిక ఒకే ఒక మార్గం
నా గుండె గుమ్మానికి
నీ స్మృతుల చిహ్నాలు అద్దడం తప్ప
నేనేం చేయగలను?
అమ్మా! నన్ను క్షమించు!!

- జి. శైలూషి

జాతర మొదలయి నాలుగు రోజులు దాటింది.

చిడిమానుకు దక్షిణం వీధి ముఠా, నాగళ్ళవారు, పోలేరు బండ్లకు తూర్పు వీధి పమిడిపళ్ళవాళ్ళు, పోటీ పడ్డారు. పొంగళ్ళుకు ఉత్తరం వీధి రాయుడు ముఠా అంతా కలిశారు రచ్చబండ దగ్గర. కక్షలు, కార్పణ్యాలు ఎన్ని వున్నా పోలేరు జాతర పెండ్లి పందిర యింది.

గణాచారి ఆదేశాలనుసరించి జాతరకు ఎడ్ల బండ్లు సిద్ధం అయ్యాయి.

మాఖ బహుళ పున్నమికి ముహూర్తం నిర్ణయమైంది.

వల్లభరాయుడి అనుంగు జనం సంబరాలన్నీ చూసుకుంటున్నారు.

రాయుడు జనంలో కల్సిపోయాడు. ఒకటై పోయాడు. చాముండీ యాగం మొదలెడదాం అన్నాడు రాయుడు. జనం తలూపారు. దిగంబర చైతన్య మహరాజ్ గార్ని ఆహ్వానించడానికి ఆహ్వాన కమిటీ ప్రారంభం అయింది. స్వాములవారి శిష్యులకు, వారి వెంట వచ్చే లొట్టిపిట్టలకు, గున్న ఏనుగులకు కావలసిన వసతులకు వెరసి చందాలు లక్షల్లో వసూలు చేద్దామని నిర్ణయం జరిగింది. వల్లభరాయుడే కోశాధికారి.

వసూళ్ళకి తూర్పు వీధి జమ్మలవారు, స్వాముల సేవలకు కైంకర్యాలకు, ఆహ్వానానికి ఉత్తరం వీధి నాయుడి ముఠా. అసలయిన డబ్బు లావాదేవీలు వసూలు, ఖర్చులూ అన్నీ వల్లభరాయుడే స్వయంగా చూసుకుంటున్నాడు. వల్లభరాయుడి కీర్తి, నియోజక వర్గం

# ఆణిముత్యాలు

యుద్ధాన్ని ప్రకటించే అధికారం ప్రజలకే ఉండాలి. ఎందుకంటే దానివలన కలిగే ఖర్చు, ప్రాణ, ధన నష్టాలు ప్రజలు భరిస్తుండగా ప్రభుత్వం దానివలన కలిగే లాభాలనే అనుభవిస్తుంది కనుక.

– జేమ్స్ మేడిసన్, అమెరికా 4 వ ప్రెసిడెంటు

యుద్ధం ఆరంభంలో అందరూ తాము గెలుస్తామని భావిస్తారు. తర్వాత శత్రువు ఓడిపోతాడని భావిస్తారు. ఆ తర్వాత శత్రువు కూడా నష్టపోతున్నాడని సంతోషిస్తారు. చివరికి ఆశ్చర్యమేమంటే, దీనిలో అందరికీ ఓటమే.

– కార్ల్ క్రౌస్, జెర్మన్ వ్యంగ్యకారుడు

ఇతిహాసం పరిశీలిస్తే తెలిసేదేమంటే శక్తివంతుల మొండకొడితనం, జ్ఞానవంతుల నిర్లిప్తత, న్యాయం ప్రదర్శించిన నిశ్శబ్దం దుష్టశక్తుల విజయానికి దోహదం చేస్తాయి.

– హేల్‌సెలాసీ, ఇథియోపియా రాజు

విజయవంతుని ఎవర్నూ నిజం చెప్పావా? అని అడగరు. – అడాల్ఫ్ హిట్లర్

వంద అబద్ధాలు చెప్పినా అబద్ధం నిజం కాదు. అదే విధంగా నిజం ఎవ్వరూ చూడనంత మాత్రాన అబద్ధం కాదు.

– మహాత్మా గాంధి

సేకరణ : వి.కె. మోహన్

అంతా పాకిపోయింది. ఎక్కడచూసినా కోలాహలం, తిరునాళ్ళ సంబరం.

అంగళ్ళు వెలిశాయి. చిడిమాను వేయటానికి రాజమండ్రి టేకుమాను వచ్చింది. కుర్రకారు ఆనందానికి పట్టపగ్గాలు లేవు. ప్రభల మీద డాన్సులతో జనం ఊగిపోతుంటే, మరో పక్క అమ్మవారి పూనకంతో గణాచార్లు ఊగిపోతున్నారు. పానకం బిందెలతో నీళ్ళు పార బోస్తున్నారు జనం. వేల్పూరు మేజువాణీ మేళం మరో ఆకర్షణ అయింది. చాముండీ యాగం మొదలయిన దగ్గర నుండి అక్కడ తీర్థప్రజలకు తక్కువలేదు. రెండు పూట్ల షడ్రసోపేతమైన ఉచిత భోజనం, ప్రసాదాలు, పోలీసు బందోబస్తుతో క్యూలలో జనం.

వల్లభరాయుడి ప్రభ వెలిగిపోతున్నది. పలుకుబడి పెరిగిపోతున్నది.

వచ్చిపోయే వి.ఐ.పి లతో వల్లభరాయుడు తలమునకలవుతున్నాడు.

సరిగ్గా యిక్కడే మొదలయింది గొడవంతా...

చివరి రోజుగా బండ్లు పోలేరమ్మ గుడి చుట్టూ తిరిగి, చిడిమానుతో సహబండ్లు విప్పి వేస్తారు. తూర్పు వీధిగా పోవాల్సిన బండ్లు దక్షిణం వీధి తిరిగే సరికి, పడమటి వీధి వారికి, ఉత్తరం వీధివారికి జగడాలుపడ్డాయి. బండ్లు కదల్లేదు. ముఠాలు రెండు జట్లుగా విడిపోయాయి. అంగుళం బండి కదిలితే తలలు తెగుతాయని ముఠావారు బరిసెలు, గొడ్డళ్ళతో కూర్చున్నారు. అదే అదను చూసి ఎదుటి పక్షంవారి ముఠాలో చేరాడు కాశినాయుడు. వల్లభరాయుడి ముఠా రాజీకి ఎవ్వరూ ససేమిరా అన్నారు. గణాచార్లు చిందులతో బండ్లు అక్కడే విప్పుతున్నారు. బండ్లు అక్కడే విడిస్తే అమ్మవారు ఆగ్రహిస్తుందన్నారు ఆచార్లు. తలలతోపాటు, వందల టెంకాయలు పగిలాయి.

గణాచార్ల పూనకాలు, ఆచార్ల ఆధ్వర్యంలో తిరిగి బండ్లు ఎలాగో పోలేరమ్మ గుడి చేరుకున్నాయి. గండం గడిచిందనుకున్నాడు వల్లభరాయుడు మరియు జనం.

తగాదాలు పెట్టుకున్న కాశినాయుడు ముఠామీద జనం కసిగా ఉన్నారు. జాతరలో వల్లభరాయుడిది పైచేయి అయింది.

పోలేరు గుడి దగ్గర జీవకారుణ్య సంఘంవారు శిబిరం మొదలెట్టారు.

జీవాలు తెగటానికి వీలులేదని వత్తిడి తెస్తున్నారు. ఎవరైనా ఆ పని చేస్తే వూరుకుండేది లేదని తెగేసి చెప్పారు.

జనం అంతా వల్లభరాయుడి దగ్గరికి పొర్లబడ్డారు.

వల్లభరాయుడి సలహాతో యిం డ్లలోనే జీవాల నైవేద్యం పెడుతు న్నారు పోలేరమ్మకు. ఏదైనా భారం నా మీద వేసుకున్నానన్నాడు. అమ్మ వారికంటే వల్లభరాయుడి మీద నమ్మకం జాస్తి అయింది జనానికి ఈ జాతరతో.

జనానికి దగ్గరవుతున్న రాయుడ్ని చూసి కాశినాయుడు పళ్ళు కొరుక్కుంటున్నాడు. కాశినాయుడి ముఠా ఏం చెయ్యటానికి పాలుపోవటం లేదు. కావేషాలు పెంచుకుంటున్నారు.

గుడికి కమిటీ వేశారు. గుడి సర్వాంగ సుందరంగా ముస్తాబైవుంది. ట్రస్టు బోర్డు ఏర్పడింది. ఎండోమెంటువారి సలహాతో టెంకాయకు టిక్కెట్టు, దర్శనానికి టిక్కెట్టు, హుండీ ఏర్పడ్డాయి. అంతా రాయుడిగారి ఆధ్వర్యంలోనే జరుగుతున్నాయి.

మళ్ళీ ముందస్తుకు హడావిడి జరుగుతున్నది. ఈసారి వల్లభరాయుడు నుంచుంటే గెలవటం ఖాయం అని జనం అనుకుంటున్నారు.

పోలేరమ్మ గుళ్లో వుందో లేదో గాని, వల్లభరాయుడు ఎలక్షన్‌లో వున్నాడు. రాజకీయ జాతర్లలో తలలు తెగిన జనం తాలుకు సమాధులు గుడి ముందరగా వెలిశాయి. ❁

